RNI No: APTEL /25/A2860

# సాయంకాలం
సీమ వార్త

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 40 | పేజీలు : 4 | మంగళవారం 11 ఆగస్టు 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-




## తప్పులకు 'ఏఐ'ని నిందిస్తే కుదరదు

- బ్యాంకులకు ఆర్బీఐ గట్టి హెచ్చరిక
- ఏఐపై అర్థవంతమైన మానవ పర్యవేక్షణ ఉండాలని సూచన
- 'అల్గారిథమ్ నిర్ణయించింది' అనే సమాధానం ఆమోదయోగ్యం కాదన్న ఆర్బీఐ
- రుణాలు, కస్టమర్ సేవల్లో ఏఐ ఎంతో ఉపయోగకరమని వెల్లడి
- ఏఐతో జరిగే మోసాలను ఎదుర్కోవడానికీ ఏఐయే అవసరమని వ్యాఖ్య



## ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం..

- ఆగస్టు 15ను పండుగలా జరుపుకుందాం: మోదీ
- 'హర్ ఘర్ తిరంగా'లో పాల్గొనాలని మోదీ పిలుపు
- ఆగస్టు 15న ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం ఎగరేయాలని సూచన
- స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించాలని విజ్ఞప్తి
- 'వికసిత్ భారత్' నిర్మాణానికి ప్రతిజ్ఞ చేయాలని పిలుపు
- ఈ ఏడాది 'వందేమాతరం'కు ప్రత్యేక ప్రాధాన్యం



## ఆక్వా రంగానికి
# పవర్ ఊరట



- పాలకొల్లు సభలో జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు నిప్పులు
- ఆక్వారంగానికి రూ. 1,150 కోట్ల విద్యుత్ సబ్సిడీ జీవోను విడుదల చేసిన అచ్చెన్న
- ఆక్వారంగం చంద్రబాబు మానసపుత్రిక అని వ్యాఖ్య
- జగన్ చవకబారు రాజకీయాలు చేస్తున్నారని మండిపాటు

**అమరావతి**

రాష్ట్రాన్ని ఐదేళ్లపాటు వెంటిలేటర్‌పై పడేసిన వాళ్లకు, తాడేపల్లి ప్యాలెస్ దాటని మాజీ సీఎం జగన్‌కు ఆక్వా రైతుల కష్టాల గురించి మాట్లాడే హక్కే లేదంటూ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గొడ్డలి పార్టీతో ప్రజలు జాగ్రత్తగా ఉండకపోతే భవిష్యత్తుకే ప్రమాదమని ఆయన హెచ్చరించారు. సంక్షోభంలో ఉన్న ఆక్వా రంగానికి ఊపిరి పోస్తూ రూ.1,150 కోట్ల విద్యుత్ సబ్సిడీకి సంబంధించిన జీవోను మంత్రి విడుదల చేశారు. పాలకొల్లులో ఆక్వా రైతులు ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు మంత్రులు గొట్టిపాటి రవికుమార్, నిమ్మల రామానాయుడు, అసెంబ్లీ ఉపసభాపతి రఘురామకృష్ణరాజులతో కలిసి అచ్చెన్నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆక్వారంగం అనేది సీఎం చంద్రబాబు నాయుడి మానసపుత్రిక అని అభివర్ణించిన ఆయన, ఐదు కోట్ల ఆంధ్రులు చేసుకున్న పూర్వజన్మ సుకృతం వల్లనే చంద్రబాబు వంటి దార్శనిక నేత దక్కారని కొనియాడారు. 2019లో ప్రజలు ఆవేశపడి దోపిడీదారులకు అధికారం కట్టబెట్టడం వల్లే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఐదేళ్లపాటు తీవ్ర ఐసీయూ స్థితిలోకి వెళ్లిందని, - మిగతా3లో



## 'కేరళ' ఇకపై
# కేరళం

- బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- కేరళ పేరును 'కేరళం'గా మార్చే బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- విపక్షాల నిరసనల మధ్య చర్చ లేకుండానే ఆమోదముద్ర
- కేరళ అసెంబ్లీ చేసిన తీర్మానం మేరకు కేంద్రం చర్యలు

## జాతీయ సగటు కంటే
# మెరుగైన వృద్ధి



- పరుగులు పెడుతున్న ఏపీ ఆర్థిక వ్యవస్థ..
- జాతీయ సగటును మించి ఏపీ ఆర్థిక వృద్ధి నమోదు
- 2025-26లో 9.9 శాతానికి చేరిన రాష్ట్ర స్థూల ఉత్పత్తి వృద్ధి రేటు
- వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో గణనీయమైన ప్రగతి
- ఎల్ నినో ప్రభావంపై సీఎం చంద్రబాబు ఆందోళన
- సంక్షోభంలోనూ 15% వృద్ధి లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు ఆదేశం

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ స్థిరమైన వృద్ధి పథంలో పయనిస్తోంది. జాతీయ వృద్ధి రేటును అధిగమించి, వరుసగా రెండో ఏడాది కూడా రాష్ట్రం మెరుగైన ప్రగతిని నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి వృద్ధి రేటు 9.9 శాతానికి చేరుకున్నట్లు జులై 2026 నెలవారీ ఆర్థిక నివేదిక స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రణాళికా విభాగం అధికారులు ఈ నివేదికను సమర్పించారు. నివేదిక ప్రకారం, వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో రాష్ట్రం గణనీయమైన వృద్ధిని - మిగతా3లో

## దేశానికే స్ఫూర్తిగా
# తెలంగాణ మోడల్



- పేద పిల్లల కలలకు బలమైన పునాదులు వేయాలంటే నిజమైన సంకల్పం ఉండాలి
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయన్న రేవంత్
- ప్రతి చిన్నారికి ప్రపంచ స్థాయి విద్యను అందించడమే లక్ష్యమని వ్యాఖ్య

**హైదారాబాద్**

భవనాలు నిర్మించడం ఎవరికైనా సులభమే కావచ్చు.. కానీ పేద పిల్లల కలలకు బలమైన పునాదులు వేయాలంటే ప్రభుత్వానికి నిజమైన సంకల్పం ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయంటూ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. కులం, మతం, ప్రాంతం, పేదరికం అనే అసమానతలను చెరిపేస్తూ... ప్రతీ చిన్నారికీ కార్పొరేట్‌తో సమానమైన ప్రపంచ స్థాయి విద్యను అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక మౌలిక వసతులతో రూపుదిద్దుకుంటున్న ఈ సమీకృత గురుకులాలు సాధారణ పాఠశాలలు మాత్రమే కావని... పేద కుటుంబాల పిల్లలను రేపటి శాస్త్రవేత్తలుగా, పరిపాలకులుగా, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే జ్ఞాన మందిరాలని సీఎం - మిగతా3లో

## సరైన దుస్తులు ధరించండి

- బనియన్, నిక్కరు తొడిగిన ఆప్ ఎమ్మెల్యేపై సీఎం రేఖా గుప్త ఆగ్రహం
- బనియన్, నిక్కరుతో కనిపించిన ఎమ్మెల్యే అనిల్ ఝా
- అసెంబ్లీలో ఎమ్మెల్యేపై తీవ్రంగా స్పందించిన సీఎం రేఖా గుప్తా





## రేవంత్ సోదరులకు కోట్ల రూపాయలు ఎలా వస్తున్నాయి?

- "సీఎం సోదరుల వ్యవహారశైలిపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం
- రాష్ట్రంలో సీఎం రేవంత్ సోదరులకు ప్రత్యేక రూల్స్ ఎందుకు?
- సీఎం రేవంత్‌రెడ్డి దోపిడీని ప్రజలకు వివరిస్తాం

## తెలంగాణ ఓటర్ల జాబితాలో
# భారీ మార్పులు

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి
- అన్‌కలెక్టబుల్ ఫారాల్లో అత్యధికంగా 45,18,961 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లినవారిగా గుర్తించారు
- ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు సర్ ప్రక్రియ




**హైదరాబాద్**

తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎన్యుమరేషన్ ప్రక్రియలో కీలక గణాంకాలు వెలువడ్డాయి. ఓటర్ల వివరాల సేకరణ, పరిశీలన అనంతరం రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య, ఎన్యుమరేషన్ ఫారాల స్థితిపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి వివరాలను మంగళవారం మీడియాకు రిలీజ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,38,26,448 మంది(3.38 కోట్ల) ఓటర్లు ఉన్నట్లు గుర్తించారు. ఇందులో 2,64,87,214 ఎన్యుమరేషన్ ఫారాలు డిజిటైజ్ చేయగా.. 78.30 శాతం ప్రక్రియ పూర్తయింది. మరో 73,39,234 ఫారాలు (21.70 శాతం) అన్‌కలెక్టబుల్‌గా - మిగతా3లో

మంగళవారం 11 ఆగస్టు 2026

సీమ వార్త
సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

# ధర్మవరంలో ఇంటింటా జనానికి శ్రీరామ్ ని ఆభయం..!!

....సుబ్బారావు పేటలో 'ఇంటింటా టిడిపి'.

ప్రజా సమస్యల పరిష్కారానికి పరిటాల శ్రీరామ్ భరోసా

సొంత ఖర్చులతో ఎస్సీ కాలనీకి వాటర్ ట్యాంక్ నిర్మాణం:

టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్

ఇళ్ల మంజూరుపై అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు చేపడతామని వెల్లడి





**ధర్మవరం ఆగస్టు 11 సీమ వార్త సాయంత్రం.** ధర్మవరం మండలం పరిధిలోని సుబ్బారావు పేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ నేతృత్వంలో 'ఇంటింటా టిడిపి' కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతీ ఇంటికీ తిరిగిన పరిటాల శ్రీరామ్, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరంగా తెలియజేశారు. ఈ పర్యటనలో భాగంగా ఎస్సీ కాలనీవాసులు తమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకువెళ్లారు. కాలనీలో తీవ్ర తాగునీటి సమస్య ఉందని, అలాగే తమకు స్వంత స్థలాలు ఉన్నప్పటికీ ఇళ్లు నిర్మించుకోవడానికి హౌసింగ్ శాంక్షన్ కావడం లేదని, వెంటనే ఇళ్లు మంజూరు చేయించాలని కోరారు.కాలనీవాసుల వినతులపై పరిటాల శ్రీరామ్ వెంటనే సానుకూలంగా స్పందించారు. ఎస్సీ కాలనీలో తాగునీటి ఎద్దడిని తీర్చేందుకు తన సొంత ఖర్చులతో సిస్టం ట్యాంక్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అలాగే కొత్త ఇళ్ల మంజూరు కోసం వెంటనే మండల అధికారులతో మాట్లాడి శాంక్షన్ అయ్యేలా చూస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏటి గంగమ్మ జాతర పూరి

# జనం మమేకం





మండల పూజ కార్యక్రమాలతో ఆలయం వద్ద పండుగ వాతావరణం.

బూదిలి చిత్రావతి ఒడ్డునగల గంగమ్మ గుడిలో ఘనంగా వేడుక

# అనంతలో... ప్రజల ఫిర్యాదులపై పయ్యావుల దృష్టి.

మంత్రి కార్యాలయంలో ప్రజా దర్బార్... ప్రజల నుంచి విశేష స్పందన.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న....ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.

**అనంతపురం ఆగస్టు 11 సీమ వార్త సాయంత్రం.**





అనంతపురంలోని రామ్‌నగర్‌లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో గౌరవ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక,వాణిజ్య పన్నులు మరియు శాసనసభవ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ గారు రెండవ రోజు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను మంత్రివర్యుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి అందిన ప్రతి వినతిని మంత్రివర్యులు స్వయంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

# రైతన్నకు ఇవ్వండి రాయితీ..!!

....రైతుల పంట రుణాలు తక్షణమే మాఫీ చేయాలి

....కాంగ్రెస్ పార్టీ పెనుగొండ నియోజకవర్గ ఇన్చార్జి నరసింహులు డిమాండ్.

**గోరంట్ల ఆగస్టు 11 సీమ వార్త సాయంత్రం.**



ఎల్-నినో ప్రభావం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని కాబట్టి రైతుల పంట రుణాలు తక్షణమే మాఫీ చేయాలని కాంగ్రెస్ పార్టీ పెనుగొండ నియోజకవర్గ ఇన్చార్జ్ నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపాతం లేక రైతులు పంటలు కూడా వేయలేని ధీన స్థితిలో ఉన్నారు. ఈ విపత్కర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని రైతులందరి రుణాలను చంద్రబాబు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సంపూర్ణంగా మాఫీ చేయాలని పెనుకొండ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము.

?ఒకవైపు పారిశ్రామికవేత్తలకు భారీగా రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం, అన్నదాతల విషయంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం విచారకరం. రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణమే స్పందించి సంపూర్ణ రుణమాఫీ ప్రకటించడంతో పాటు, పశువుల రక్షణ కోసం ఉచితంగా పశుగ్రాసాన్ని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.



## బాలికలకు విద్యే

# ఆయుధం..!!

....బాలికలు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలి.

.....విద్యతోనే బాలికలకు ఉజ్వల భవిష్యత్.

....కష్టాలను అధిగమించి ఉన్నత శిఖరాలకు చేరాలి.

...బేటీ బచావో--బేటీ పడావో" కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత.

.... పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి, కలెక్టర్ శ్యాంప్రసాద్.








**పుట్టపర్తి ఆగస్టు 11 సీమ వార్త సాయంత్రం.** బాలికలు విద్యను ఆయుధంగా చేసుకుని జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని, వాటిని సాధించే దిశగా పట్టుదలతో ముందుకు సాగాలని బీసీ సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి సవిత పిలుపునిచ్చారు. పుట్టపర్తిలో మంగళవారం "బేటీ బచావో--బేటీ పడావో"లో భాగంగా నిర్వహించిన "బాలికే భవిష్యత్" కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం బాలికలు, విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తన భవిష్యత్తుకు సంబంధించి ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువులు తమ పిల్లల భవిష్యత్తు కోసం పడుతున్న కష్టాన్ని గుర్తించి, వారి ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా ధైర్యంగా పోరాడాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిరుత్సాహపడకూడదని బాలికలకు సూచించారు. నేడు దేశంలో మహిళలు అత్యున్నత స్థానాల్లో కొనసాగుతున్నారని తెలిపారు. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము మహిళగా ఉండటం, దేశ ఆర్థిక శాఖకు మహిళ అయిన నిర్మలా సీతారామన్ నాయకత్వం వహించడం మహిళల సామర్థ్యానికి నిదర్శనమన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. 33 శాతం రిజర్వేషన్లతో పాటు మహిళలు, బాలికలు అన్ని రంగాల్లో ముందుకు రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. బాలికలు ప్రతి రంగంలోనూ తమ ప్రతిభను నిరూపించు కోవాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని మంత్రి సవిత పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థినులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు సోషల్ మీడియా వినియోగాన్ని - మిగతా3లో

## మండల హెచ్ పీ గ్యాస్ వినియోగదారులకు ఈ కేవైసీ ని తప్పనిసరిగా చేయించుకోండి

-- హెచ్ పీ గ్యాస్ నిర్వాహకుడు డీసీ లోకేష్



**సోమందేపల్లి ఆగష్టు 11 సీమ వార్త సాయంకాలం** మండల వ్యాప్తంగా ఉన్న హెచ్ పి గ్యాస్ వినియోగదారులు వెంటనే తమ ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని ఏజెన్సీ నిర్వాహకుడు డీసీ లోకేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇంతవరకు ఈ కేవైసీ పూర్తి చేయని వినియోగదారులు సోమందేపల్లి లోని మంజునాథ హెచ్ పీ గ్యాస్ గ్రామీణ విక్రేత కార్యాలయానికి వచ్చి వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. ఈ ప్రక్రియకు ఈనెల 14వ తేదీ చివరి గడువుగా నిర్ణయించినట్లు తెలిపారు. నిర్ణీత గడువులోగా పీకేవైసీ చేయించుకోకపోతే గ్యాస్ కనెక్షన్ తొలగించే అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## చేసిన అభివృద్ధి పనులు చెప్పడానికే డోర్ టు డోర్ కార్యక్రమం



**మడకశిర ఆగస్టు 11 సీమ వార్త సాయంకాలం** కూటమి ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేశాడానికే డోర్ టు డోర్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు టిడిపి నాయకులు తెలిపారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని రొల్ల మండలం రంగనపల్లిలో డోర్ టు డోర్ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కన్వీనర్ జీకే ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మంజునాథ్, యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడానికే ఇంటింటికి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అక్కమ్మ హనుమంతరాయప్ప, టిడిపి నాయకుడు హనుమంతరాయప్ప సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఏటి గంగమ్మ జాతర పూరి జనం మమేకం.

మండల పూజ కార్యక్రమాలతో ఆలయం వద్ద పండుగ వాతావరణం.

బూదిలి చిత్రావతి ఒడ్డునగల గంగమ్మ గుడిలో ఘనంగా వేడుకలు.







**గోరంట్ల ఆగస్టు 11 సీమ వార్త సాయంత్రం.** ఆలయం కట్టి 41 రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో మండల పూజా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం బూదిలి గ్రామంలో గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు ఈడిగ బాబయ్య, ఈడిగ రవి, పోస్ట్ నరసింహమూర్తి, శ్రీనివాసులు, సోమశేఖర్ నాయక్, ఉలవల సోమశేఖర్ ల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అయితే హైదరాబాద్ ప్రాంతానికి చెందిన దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఆలయానికి విగ్రహాలు దానం చేసినట్టు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ నేపథ్యంలో శంకర శాస్త్రి సాకారంతో ఆలయ ప్రాంగణంలో హోమాలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున కళాశాల జ్యూతులతో ఆలయం వరకు వచ్చి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.

## అన్నవరం ఆలయ కమిటీ మెంబర్‌కు ఘనంగా సన్మానం



**మడకశిర ఆగస్టు 11 సీమ వార్త సాయంకాలం** నియోజకవర్గ పరిధిలోని రోళ్ళా మండల కేంద్రంలో మంగళవారం అన్నవరం ఆలయ కమిటీ మెంబర్ రామాంజనేయులను ఘనంగా సన్మానించారు. మారుమూల ప్రాంతమైన గుడిబండ మండలం జంబలబండ గ్రామానికి చెందిన రామాంజనేయులు అన్నవరం ఆలయ కమిటీ మెంబర్గా ఎన్నిక కావడం ఎంతో అదృష్టమని ఈ సందర్భంగా వారు తెలిపారు. తెలుగుదేశం పార్టీకి ఎల్లప్పుడూ కష్టపడే వారిని పార్టీకి కష్టపడిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి, కన్వీనర్ ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి సన్నతిమప్ప, హూలి కుంట నాగరాజు, డీలర్ నాగరాజు తదితరులు ఉన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేనేత కార్మికుల ధర్నా

--నేతన్న సేవా పథకం అర్హులకు అందలేదని ఆగ్రహం



**సోమందేపల్లి ఆగష్టు 11 సీమ వార్త సాయంకాలం** సోమందేపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కార్మిక సంఘాలు, చేనేత కార్మికులు మంగళవారం ధర్నా నిర్వహించారు. నేతన్న సేవ పథకంలో అర్హత ఉన్న నిజమైన చేనేత కార్మికులకు లబ్ధి చేకూరలేదని కార్మికులు ఆరోపించారు. కేవలం 200 మందికి మాత్రమే చేనేత ఉచిత విద్యుత్ యూనిట్లను విద్యుత్తు సిబ్బంది గుర్తించారన్నారు. అయితే నేడు 850 మందికి నేతన్న సేవ ఎలా వచ్చాయని ఆరోపించారు.అర్హత ఉన్న ప్రతి చేనేత కార్మికుడికి రూ"25 వేల ఆర్థిక సాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఒక ప్రైవేటు పాఠశాల సిబ్బందికి నేతన్న నేస్తం ఎలా వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అర్హుల జాబితాను పారదర్శకంగా పునఃపరిశీలించి, అన్యాయం జరిగిన కార్మికులకు వెంటనే న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు శీలా నారాయణస్వామి, సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు బాలస్వామి,సిపిఐ మండల కార్యదర్శి రాజగోపాల్, గంగరాజు,రంగన జయమ్మ,మాల అంజనమ్మ,దాసరి సుధాకర్,కురబ శ్రీనివాసులు,ఈడిగ నాగరాజు, బాలం రామాంజనేయులు, బెస్త గోపాల్,మరియు చేనేత కార్మికుల పాల్గొన్నారు.

## ఉత్సవ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎం. తిప్పేస్వామి



**మడకశిర ఆగస్టు 11 సీమ వార్త సాయంకాలం** పట్టణంలో జరిగిన మారెమ్మ ఉత్సవ మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పాల్గొన్నారు. జాతర మహోత్సవ కార్యక్రమంలో మడకశిర మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ ఎం. తిప్పేస్వామి పాల్గొన్నారు. పట్టణంలో దండి మారమ్మ, పూజమ్మ, ములకంటమ్మ దేవతలకు జ్యోతుల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎం. తిప్పేస్వామి పాల్గొని అమ్మవార్ల ఆశీర్వాదాలు పొందారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం జాతర కమిటీ సభ్యులు డాక్టర్ ఎం. తిప్పేస్వామి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జయరాజ్, మాజీ వైస్ మున్సిపల్ చైర్మన్ రామచంద్రరెడ్డి, మెలవాయి మాజీ సర్పంచ్ రంగనాథ్, మాజీ కౌన్సిలర్ సీనా, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మంజునాథ్, సీనియర్ నాయకులు సుధీర్‌రెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి ఆంజనేయులు, సోషల్ మీడియా కన్వీనర్ నవీన్, రాజ్‌కుమార్, గుండుమల నాగేష్, నరేష్ తదితరులు, అలాగే పట్టణ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలికలకు విద్యే ఆయుధం..!!





-మొదటిపేజీ తరువాయి

తగ్గించుకోవాలని మంత్రి సూచించారు. సెల్‌ఫోన్‌ను అవసరమైన మేరకు మాత్రమే ఉపయోగించాలని, ఎక్కువ సమయం సోషల్ మీడియాలో గడపకుండా చదువు, నైపుణ్యాభివృద్ధి, క్రీడలపై దృష్టి సారించాలని తెలిపారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటే అది భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.తల్లిదండ్రులు తమ పిల్లల కోసం ఎన్నో కష్టాలు పడుతున్నారని, వారి కష్టాన్ని విద్యార్థులు గుర్తించుకోవాలని మంత్రి సూచించారు. తల్లిదండ్రులు, గురువుల సూచనలను పాటిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని అన్నారు.జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. బాలికల హక్కులను పరిరక్షించడంతో పాటు వారికి విద్య, భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.బాలికలు, చిన్నారులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి సహాయం పొందాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లికి వందనం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. బాలికల విద్యను ప్రోత్సహించేందుకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వంటి చర్యలు చేపట్టినట్లు వివరించారు.విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని మంత్రి సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు. సత్యసాయి జిల్లాలో "షైనింగ్ స్టార్స్" కార్యక్రమంలో కూడా బాలికలు పెద్ద సంఖ్యలో ఉన్నారన్నారు.. బాలికల విద్య, భద్రత, సాధికారత, భవిష్యత్తు లక్ష్యాలపై కార్యక్రమంలో అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, , ఎస్టీ కమిషన్ సభ్యులు సోంలా నాయక్, సైకియాట్రిస్ట్ సుధీర్ చంద్ర, పద్మశ్రీ, అర్జున అవార్డు గ్రహీత మాలతీ ,సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, , విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డివారి వీధిలో....ఇంటింటికి టిడిపి వంద శాతం సర్వే.

పాల్గొన్న పట్టణ టిడిపి నాయకులు



**గోరంట్ల ఆగస్టు 11 సీమ వార్త సాయంత్రం.** కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే "ఇంటి-ఇంటికీ తెలుగుదేశం" కార్యక్రమం కు శ్రీకారం చుట్టారు, ఈ సందర్భంగా ఈ కార్యక్రమాల్లో పట్టణ టిడిపి నాయకులు నిమ్మల శ్రీధర్, నాగే నాయక్, గిరిధర్ గౌడ్, అజంతుల్లా,నబీ రసూల్, రఘునాథ్ రెడ్డి కురుమల వేణుగోపాల్ దాదు లు పాల్గొని ఇంటింటి సర్వే నిర్వహించారు.గోరంట్ల టౌన్ లోని రెడ్డివారివీధి 238 లలో నిర్వహించారు, బూత్ నెంబర్ లలో కుటుంబాలను సందర్శిస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించి, మై టిడిపి యాప్ ద్వారా వివరాలను 378 ఇండ్లు ఉండగా 378 ఇండ్లను నమోదు చేసి , 100% శాతం పూర్తి చేశారు, అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు వివరించారు, ఈ కార్యక్రమంలో సిక్స్ మ్యాన్ కమిటీ సభ్యులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జి లు, బూత్ కన్వీనర్లు, డీలర్లు, టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పతంజలి యోగ సమితి... జిల్లా అధ్యక్షునిగా భాస్కర్ నాయుడు



**కొత్తచెరువు ఆగస్టు 11 సీమ వార్త సాయంత్రం.** శ్రీ సత్యసాయి జిల్లా పతంజలి యోగ సమితి మరియు భారత్ స్వాభిమాన్ సంస్థల శ్రీ సత్య సాయిజిల్లా అధ్యక్షుడిగా (ఇన్చార్జి) కొత్తచెరువు పట్టణానికి చెందిన ప్రముఖ యోగాచార్యులు, సామాజిక వేత్త రాజయోగి భాస్కర్ నాయుడు ఎంపికయ్యారు. ఈ మేరకు పతంజలి – భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు మంగయ్య ఆదేశాల మేరకు నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి.?అనంతపురం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పతంజలి – భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ప్రతినిధులు కోదండ రామమూర్తి, ఉమాకాంత్, మాస్టర్ మురళీకృష్ణ, శివరామ శర్మ , మాస్టర్ రవిప్రసాద్ భారత స్వాభిమాన్ అధ్యక్షులు అనంతపురంచేతుల మీదుగా భాస్కర్ నాయుడు ఈ నియామక పత్రాన్ని అందుకున్నారు.

**ముఖ్యమైన విషయాలు ఏ భవిష్యత్ కార్యాచరణ:**

30 ఏళ్ల నిరంతర సేవకు గుర్తింపు: గత మూడు దశాబ్దాలుగా విద్యా, సామాజిక, ఆధ్యాత్మిక రంగాల్లో విశేష సేవలు అందిస్తూ లక్షలాది మంది విద్యార్థులలో చైతన్యం నింపి, వారిని జ్ఞానవంతులుగా, శక్తివంతులుగా తీర్చిదిద్దిన భాస్కర్ నాయుడి సేవలను గుర్తించి ఈ బాధ్యతలను అప్పగించారు. గ్రామ స్థాయికి యోగా సేవలు: జిల్లాలోని ప్రతి గ్రామంలోనూ యోగా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి భావి భారత పౌరులతో పాటు మహిళలకు, వృద్ధులకు ఆరోగ్యం, ఆనందం అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సంస్థ నాయకులు పిలుపునిచ్చారు. ?అన్ని వ్యాధులకు యోగాతో పరిష్కారం: బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వంటి ఆధునిక జీవనశైలి వల్ల వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రాణాయామం, యోగాసనాల ద్వారా సహజసిద్ధమైన ఉపశమనం అందించే కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా విస్తృతం చేయనున్నారు. ?సమాజంలో ఆరోగ్య చైతన్యం: యోగాను కేవలం వ్యాయామంగా కాకుండా, ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగంగా మార్చి "ఆరోగ్యకరమైన మరియు శారీరక దార్శనికత కలిగిన సమాజం" నిర్మాణానికి కృషి చేయనున్నట్లు ఈ సందర్భంగా రాజయోగి భాస్కర్ నాయుడు తెలిపారు. ?తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పతంజలి- భారత స్వాభిమాన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పూజ్య స్వామి రాందేవ్ మహారాజ్ కు, దక్షిణ భారత ఇంచార్జ్ స్వామి రితిదేవ్ గుర్నజీకి మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ భాస్కర్ నాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## పురం లోని పలు కాలనీ సమస్యలపై రమేష్ రెడ్డి చొరవ.

ఎమ్మెల్యే కార్యాలయం, మున్సిపల్ అధికారులు దృష్టికి తీసుకెళ్లిన బిజెపి నేత.



**హిందూపురం ఆగస్టు 11 సీమ వార్త సాయంత్రం.** లక్ష్మీపురం మోడల్ కాలనీ మధ్యలో ఉన్న ఎన్జీవో కాలనీ ప్రజల అభ్యర్థన మేరకు బిజెపి రాష్ట్ర నాయకులు రమేష్ రెడ్డి స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయానికి మరియు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున దృష్టికి తీసుకెళ్లడం జరిగినది వారు సానుకూలంగా స్పందించి అక్కడికి విచ్చేసి ఎన్జీవో పార్క్ అభివృద్ధి లో భాగంగా పిల్లలు ఆడుకోవడానికి కిడ్స్ ప్లే జోన్, గ్రీన్ గ్రాస్ మరియు ఆయుర్వేద లక్షణాలు కలిగిన మొక్కలను నాటడం నీటి సదుపాయం కొరకు సంపు నిర్మాణం చేసి పార్కును సుందరీ కరణ చేసి ఎన్జీవో కాలనీలో దాదాపు 90 శాతం రోడ్లు పూర్తయ్యాయి మరియు మిగిలిన పనులన్నీ పూర్తి చేస్తామని తెలియజేశారు ఈ సందర్భంగా స్థానిక ప్రజల తరపున రమేష్ రెడ్డి గారు మాట్లాడుతూ హిందూపురం చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా కోట్ల వ్యయంతో అభివృద్ధి వైపు హిందూపురంను పరుగులు పెట్టిస్తున్న పెద్దలు హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణకి మరియు ప్రత్యేకంగా ఎన్డీఏ ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పురం వాసి... గోరంట్ల బస్టాండ్‌లో గుండెపోటుతో మృతి.



**గోరంట్ల ఆగస్టు 11 సీమ వార్త సాయంత్రం.** హిందూపురం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ చెందిన వ్యక్తి మంగళవారం సాయంత్రం గోరంట్ల పట్టణ బస్టాండ్ వద్ద గుండెపోటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సంఘటన స్థలానికి స్థానిక సీఐ బోయ శేఖర్ సందర్శించి వివరాలు నమోదు చేసుకున్నారు.

# తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రులకు అప్పగింత గంటలోపే అజిత్ ఆచూకీ

అజిత్‌ను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు
సీఐ, ఎస్ఐలకు అభినందనలు
వేగంగా స్పందించిన మడకశిర పోలీసులు



**మడకశిర, ఆగస్టు 11 సీమ వార్త సాయంకాలం** మండల పరిధిలోని కే జిపాళ్యం గ్రామానికి చెందిన మూడో తరగతి విద్యార్థి అజిత్ మిస్సింగ్ కేసును మడకశిర పోలీసులు వేగంగా ఛేదించారు. విద్యార్థి కనిపించకుండా పోయిన విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు అప్రమత్తమై ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టి గంటలోపే అజిత్ ఆచూకీని గుర్తించి సురక్షితంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అప్పగించారు. వివరాలకు వెళితే కేకేపాళ్యం గ్రామానికి చెందిన మూడో తరగతి విద్యార్థి అజిత్ మంగళవారం ద్విచక్ర వాహనంపై వెళ్లిన అనంతరం కనిపించకుండా పోవడంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆందోళనకు గురయ్యారు. విద్యార్థి ఆచూకీ కోసం పరిసర ప్రాంతాల్లో వెతికినప్పటికీ సమాచారం లభించకపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న మడకశిర సీఐ రాజకుమార్, ఎస్ఐ కృష్ణారెడ్డి వెంటనే స్పందించి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.విద్యార్థి మిస్సింగ్ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన సీఐ రాజకుమార్, ఎస్ఐ కృష్ణారెడ్డి ప్రతి పంచాయతీ పరిధిలో ఉన్న పోలీసు ఇన్ఫార్మర్లను అప్రమత్తం చేశారు. విద్యార్థి వెళ్లే అవకాశం ఉన్న మార్గాలు, గ్రామాలు, పరిసర ప్రాంతాలపై సమాచారం సేకరించడంతో పాటు రెండు పోలీసు జీపులను రంగంలోకి దించి గాలింపు చర్యలు చేపట్టారు. అందుబాటులో ఉన్న సమాచారాన్ని ఆధారంగా చేసుకుని పోలీసులు వేగంగా ముందుకు సాగారు.పోలీసుల సమన్వయంతో చేపట్టిన గాలింపు చర్యల ఫలితంగా కేవలం గంటలోపే విద్యార్థి అజిత్ ఆచూకీని గుర్తించారు. అనంతరం విద్యార్థిని సురక్షితంగా తీసుకువచ్చి అతని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అప్పగించారు. తమ బిడ్డ సురక్షితంగా తిరిగి రావడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. విద్యార్థిని త్వరగా గుర్తించడంలో పోలీసులు చూపిన చొరవను వారు అభినందించారు.విద్యార్థి మిస్సింగ్ సమాచారం అందిన వెంటనే ఆలస్యం చేయకుండా స్పందించి, పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేసి, వివిధ ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టిన సీఐ రాజకుమార్, ఎస్ఐ కృష్ణారెడ్డిలపై విద్యార్థి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రశంసలు కురిపించారు.చిన్నారి విషయంలో పోలీసులు వేగంగా స్పందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.మడకశిర పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి గంటలోపే విద్యార్థి ఆచూకీని గుర్తించి సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించడం పట్ల నియోజకవర్గ ప్రజలు కూడా పోలీసు అధికారులను అభినందిస్తున్నారు. చిన్నారుల విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరింత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.---

# అనుభవంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు ఇవ్వాలి

-- ఏకపక్ష విచారణ కమిటీలను రద్దు చేయాలి
-- సిపిఎం పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం



**సోమందేపల్లి ఆగష్టు 11 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలోని నక్కలగుట్ట కాలనీ ఇళ్ల స్థలాల విషయంలో హైకోర్టు ఉత్తర్వులు ( డబ్ల్యూ పి నంబర్ 8790/2020, 10810/2020,31071/2021, 15489/2023 మధ్యంతర ఉత్తర్వు, సీసీ నెంబర్ 1508/2021 ) అమలు చేస్తూ పేదలు స్వాధీన అనుభవంలో ఉన్న ప్రతి ఒక్కరి స్థలాలకు రెవెన్యూ హక్కులు కల్పించి విచారణ పేరుతో పేద ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విచారణ కమిటీలను రద్దు చేయాలని సీపీఎం మరియు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బోయ వెంకటేష్ అధ్యక్షతన మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నక్కలగుట్ట ఇళ్ల స్థలాల ప్రభుత్వ లే ఔట్ నందు ఆక్రమణలు తొలగింపు పేరుతో జరుగుతున్న విచారణ ఏకపక్షంగా రాజకీయ వివక్ష జరుగుతున్నదని తెలిపారు. ఇప్పటికే సొంత ఇల్లు లేని నిరుపేద దళిత బడుగు బలహీన వర్గాల వారు పట్టాలు ఉన్నవారు, లేనివారు సొంత ఇల్లు కట్టుకొని నివాసం ఉన్నారని, నివాసలో స్వాధీన అనుభవదారులో అందరికీ హక్కుల కల్పించాల్సింది పోయి వివాదాల సమస్యలకు తహసిల్దార్ ఆజ్యం పోస్తున్నారని విమర్శించారు. తహసిల్దార్ తమ అధికార బలగం నిరూపణ కోసం ఈ కార్యక్రమం చేస్తున్నట్లుగా కళ్లకు కనిపిస్తుందన్నారు. పేదల స్వాధీన అనుభవంలో ఉన్న స్థలాలు అన్యాక్రాంతం అయితే జరిగే పరిణామాలకు తహసిల్దార్ బాధ్యత వహించాలని హెచ్చరించారు. తహసిల్దార్ వైఖరి పాలకుల ఆశీర్వాదాలు పొందడానికా పేద ప్రజలకు న్యాయం చేయడానికి అని ప్రశ్నించారు. నక్కలగుట్ట స్థలాల విషయంలో విచారణ చేయాలని ఉన్నతాధికారుల రాత పూర్వక ఆదేశాలు ఉంటే స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. స్థలాల విషయంలో ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగే వరకూ సిపిఎం పోరాటం ఆగదని, న్యాయ పోరాటంతో పాటు మండల వ్యాప్తంగా పోరాటాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు హనుమయ్య, కొండా వెంకటేశులు, నాగభూషణ, రామాంజనేయులు, రామకృష్ణ, రవి,కుమ్మర సంజీవప్ప,కుమ్మర కిష్టప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న స్థానికులు ఉమాదేవి, హనుమక్క, శ్రీ లక్ష్మీ, ఓబులక్క, హరి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాల పట్టాలు కేటాయించాలని వినతి




**సోమందేపల్లి ఆగస్టు 11 సీమ వార్త సాయంకాలం** మండల పరిధిలోని నల్లగొండ రాయన పల్లి గ్రామస్తులు ఇళ్ల స్థలాలకు పట్టాలు కేటాయించాలని తెలుగుదేశం నాయకులు హరికృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ మారుతి ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గడ్డివాములు, పశువుల పాకలు ఏర్పాటు చేసుకొని తరతరాలుగా ఆ స్థలాలలో అనుభవంలో ఉన్నామని వాటిని ప్రభుత్వం గుర్తించి గ్రామస్తులందరికీ అనుభవంలో ఉన్న స్థలాలకు ఇంటి స్థలాలు కేటాయించి పట్టాలు మంజూరు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ శ్రీనివాసులు, మాజీ వార్డ్ మెంబర్ రామకృష్ణ, వెంకటేష్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏజెన్సీఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

ఏజెన్సీ ప్రాంతంలో... బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పర్యటన.
....అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం గా రంపచోడవరం ప్రాంతంలో పర్యటన.



**పుట్టపర్తి ఆగస్టు 11 సీమ వార్త సాయంత్రం.** అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా డా. డి. శ్రీనివాస మూర్తి, వి. గాంధీ బాబు, మధుసూదన్ రావు పోలవరం జిల్లా రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజనులతో మమేకమై, వారి అద్భుతమైన సంప్రదాయాలు, సంస్కృతి, కళలు, జీవన విధానాన్ని దగ్గరగా తెలుసుకున్నారు. ప్రకృతితో సహజీవనం చేస్తూ వారు పెంపొందించుకున్న సాంప్రదాయ జ్ఞానం, పర్యావరణ పరిరక్షణ పద్ధతులు, జీవ వైవిధ్య సంరక్షణ పట్ల వారి నిబద్ధత ఎంతో విలువైనదని, గిరిజన బాలల విద్య, ఆరోగ్యం, పోషణ, భద్రత, హక్కులు కాపాడటంతో పాటు, వారి ప్రత్యేకమైన సంస్కృతి మరియు వారసత్వాన్ని పరిరక్షించడం కూడా మన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## జీవనానికి ఇబ్బందిగా ఉంది జీతాలు ఇవ్వండి.

గోరంట్ల మేజర్ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు గగ్గోలు.
5 నెలలుగా జీతాలు రాలేదని....ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసిన కార్మికులు.



**గోరంట్ల ఆగస్టు 11 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల మేజర్ పంచాయతీ ఏ లైన్ లో పారిశుధ్య కార్మికులుగా నిరంతరం పనిచేస్తున్నామని గత ఐదు నెలలుగా జీతాలు లేక మా కుటుంబ జీవనం ఇబ్బందిగా మారిందని మండల ఎంపీడీవో కమలా బాయికి పంచాయతీ కార్మికులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్మిక యూనియన్ నాయకులు నారాయణరెడ్డి, చిన్నప్పయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడంతో స్పందించిన అధికారులు తక్షణమే రెండు నెలల జీతాలు ఇస్తామని హామీ ఇచ్చినట్లు కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి గణేష్ సింగ్, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సోమందేపల్లి లో అంగన్వాడీ టీచర్లకు ట్రైనింగ్



**సోమందేపల్లి ఆగష్టు 11 సీమ వార్త సాయంకాలం** మండలం పరిధిలోని 3 సెక్టార్ల అంగన్వాడీ టీచర్లకు పిడి ఆదేశాల మేరకు సీడీపీఓ డాక్టర్ శాంతలక్ష్మ సూచనలతో జ్ఞానజ్యోతి 3 వ సం " 6 రోజులు ట్రైనింగ్ సోమందేపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం మొదటి రోజు ట్రైనింగ్ జరిగింది. మొదటి విడతగా మూడు రోజులు అనగా ఈ నెల 11, 12, 13 తేదీ లలో జరుగుతాయని ఈ ట్రయినింగ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం నూతన విద్యా విధానంలో భాగంగా అంగన్వాడి స్కూల్లో పిపి 1, పిపి 2 గా రెండు భాగాలుగా చేసిన పిల్లలకు మాట్లాడడం, ఆటలు ఆడడం, వ్రాయడం, చదవడం నేర్పడం జరుగుతుందని దీనికి సంబంధించి ఎలా చేయాలో అనేటువంటి విధానాలు అంగన్వాడి ఉపాధ్యాయులకు ట్రైనింగ్ ఇవ్వడం జ్ఞానజ్యోతి ముఖ్య ఉద్దేశ్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శు భారాణి, యం ఈ ఓ 2 ఆనందబాబు, జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులు డిఆర్పీలు చంద్ర, నాగరాజు, రవి, శ్రీదేవి గారు మరియు అంగన్వాడి కార్యకర్తలు టీచర్స్ పాల్గొన్నారు.

## తుంగోడులో గ్రామ సభ

-- ప్రతి రైతు భూమిని రీ సర్వే చేస్తాం..తహసీల్దార్



**సోమందేపల్లి ఆగష్టు 11 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలోని తుంగోడు గ్రామంలోని సచివాలయంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మారుతి మాట్లాడుతూ మీ యొక్క భూమిని రీ-సర్వే చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా తమ పొలాల వద్ద ఉండి సర్వే ప్రక్రియను పరిశీలించాలని సూచించారు. భూమి హద్దులు, విస్తీర్ణం, ఇతర వివరాలను సర్వే సిబ్బంది నమోదు చేసే సమయంలో రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఏవైనా అభ్యంతరాలు, సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు.

## హెచ్ఐవి పై గ్రామాలలో విస్తృత ప్రచారం



**సోమందేపల్లి ఆగష్టు 11 సీమ వార్త సాయంకాలం** మండలం కేంద్రంలోని చాకర్లపల్లి గ్రామంలో హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ ఆదేశాలతో హెచ్ఐవి కౌన్సిలర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రజలకు రక్త పరీక్షల నిర్వహించారు. హెచ్ఐవి బారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రతి ఒక్కరూ కూడా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఆరోగ్యం పై శ్రద్ధ వహించి హెచ్ఐవి నివారణకు అవసరమైన జాగ్రత్తలు పాటించి తమ కుటుంబంతో సంతోషంగా జీవించాలని కోరారు.

## కుక్కల దాడి లో ఏడు గొర్రె పిల్లలు మృతి తీవ్ర ఆవేదన లో భాధితుడు







**మడకశిర ఆగస్టు 11 సీమ వార్త సాయంకాలం** మండల పరిధిలోని గౌడనహళ్ళి పంచాయితీ జమ్మానిపల్లి గ్రామం లోని గొర్రెల కాపరి శేషప్ప కటుంబ సభ్యులతో వ్యక్తి గత పనుల మీద ఏడు గొర్రె పిల్లలను ఇంటి ఆవరణలోని గొర్రెల పాక లో మేత వేసి వెళ్లారు . ఎవరు లేని సమయంలో కుక్కలు కాంపౌండ్ లోని చిన్న సందులో దూరి గొర్రె పిల్లలు పై దాడి చేసి చింపేసినాయి. తిరుగు ప్రయాణం లో కుక్క చిన్న సందులో ఇరుక్కున్న విషయాన్ని గ్రామస్తులు గమనించి వెళ్లి చూడగా ఏడు గొర్రెలు మృతి చెందాయి. మడకశిర నుండి వచ్చిన గొర్రెల కాపరి బాధితుడు శేషప్ప కు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు 40 వేల వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి క్రూర మృగాలైన కుక్కలను అరికట్టాలని తెలిపారు.

## 13న నియోజకవర్గ ప్రజలకు స్మశానవాటికల భూమి కేటాయింపు

**బాలాజీనగర్‌లోని టీడీపీ కార్యాలయంలో సమీక్ష జరిపిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**



**మడకశిర ఆగస్టు 11 సీమ వార్త సాయంకాలం** నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో స్మశానవాటికలకు భూమి కేటాయింపు కోసం ఈ నెల 13న నియోజకవర్గ ప్రజలకు భూమి కేటాయింపు ప్రక్రియను ప్రారంభించనున్నట్లు జిల్లా అధ్యక్షులు , టీటీడీ బోర్డు మెంబెర్ , ఎమ్మెల్యే ఎంఎస్ రాజు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని బాలాజీనగర్‌లోని టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, వీఆర్వోలు, వీబిజి రామ్ జి అధికారులతో పంచాయతీ అధికారులు తదితర అధికారులతో సమీక్ష నిర్వహించి, గ్రామాల వారీగా స్మశానవాటికలకు అవసరమైన భూమిని గుర్తించి కేటాయించేలా చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో స్మశానవాటికకు అవసరమైన భూమి అందుబాటులో ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లో చంద్రశేఖర్, పూజారి ముకుందా, కళ్యాణ్, ఎంపీడీవోలు రామారావు, డిప్యూటీ ఎంపీడీవో ప్రకాష్, ఏపీడి జ్యోతి, ఏపీవోలు భార్గవి, మంజునాథ్, జగదీష్, శివన్న, ఓబుల్ అప్ప, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనాథ్, తిరుమల గౌడ్, శాన్వాజ్, తదితరులు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881